Serial No. | F–DTN–L–SAD–UV

# TELUGU
## (Compulsory)

*Time Allowed : Three Hours* | *Maximum Marks : 300*

## INSTRUCTIONS

*Candidates should attempt **ALL** questions.*
*The number of marks carried by each question is indicated at the end of the question.*
*Answers must be written in **Telugu**, unless otherwise directed.*
*Prescribed word-limit must be followed for Q. No. 3. The precis must be attempted **only** on the special precis sheets attached to this question paper. These precis sheets are to be carefully detached from the question paper and securely attached to the answer book.*

1. ఈ క్రింది అంశాలలో ఒక దానిని గురించి సుమారు **300** పదాలలో వ్యాసరచన చేయండి :- 100

(అ) రాజకీయాలలో వ్యక్తిగత నైతిక విలువలు.

(ఆ) సమాజ పురోగతికి ముఖ్య హేతువు మతమా ? రాజకీయాలా ?

(ఇ) అందరికీ ఆహారలబ్ధి : ప్రజాస్వామ్య వ్యవస్థ సాఫల్యానికి నిదర్శనం.

(ఈ) వాహనాలను వేగంగా నడిపే సంస్కృతి అనాలోచితవర్తనకు, నేరప్రవృత్తికి కారణం.

(ఉ) మానవమేధస్సుకు ప్రత్యామ్నాయంగా కంప్యూటర్ విజ్ఞానం.

2. ఈ క్రింది ఖండికను శ్రద్ధగా చదివి, దాని చివర ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానాలు వ్రాయండి:- 6×10=60

పారిశ్రామికీకరణ త్వరితపురోగతిని సాధిస్తున్న ఈ తరుణంలో మనము ప్రజలకు పెద్ద సంఖ్యలో మన పరిశ్రమలలో ఉపాధిని కల్పింపగలుగుతున్నాము. అయితే, ఒకానొక ఉద్యోగాన్ని సంపాదించేందుకు అవసరమైన విశిష్ట విషయ పరిజ్ఞానాని కంటే ఆ ఉద్యోగాన్ని మనకు ఇప్పించగల పరపతి ఉన్న పెద్దలెవరో తెలిసివుండటం ముఖ్యమన్న భావం అభ్యర్థులలో ఇప్పుడు ప్రబలంగా కనుపిస్తున్నది. సత్ఫలితాల సాధనకు ప్రతిభ ఆవశ్యకమని ఎవరూ అనుకోవటం లేదు. సర్వోన్నతిని సాధించే దిశగా మన విద్యావిధానం రూపొంది, ఆ సర్వోత్కృష్టతకు తగిన గుర్తింపు లభింపకపోతే ప్రతిభ అంటేనే అగౌరవం, విముఖత ఏర్పడుతాయి. ఈ నిరసన భావం మన విద్యావ్యవస్థను కలుషితం చేయడమేగాక, సమాజంలో అక్షరాస్యతను పెంపొందించే ఉద్యమాలన్నింటికీ అవరోధంగా మారుతుంది.

ఒక వంతెనను నిర్మించాలంటే అందుకు అవసరమైన ఇసుక, సిమెంటు, సున్నపురాయి మొదలైన వాటిని సరైన పాళ్ళలో కలిపి, నిర్దిష్టమైన ప్రమాణాలను అనుసరిస్తే ఆ వంతెన నిర్మాణం సక్రమంగా జరిగి అది కలకాలం నిలిచి ఉంటుంది. ఈ నిర్మాణపు విలువలు దిగజారటంవల్లే ఇక్కడేదో ఆనకట్టలో పగుళ్ళు వస్తున్నాయని, అక్కడేదో ఒక రోడ్డు వర్షానికి కొట్టుకొనిపోయిందని ప్రతిరోజూ విషాదగాథలను వినవలసి వస్తున్నది.

ఇదంతా కేవలం ఏవో భౌతికమైన పరికరాల నాణ్యతను నియంత్రించటంతో సరిపోదు. సరైన మానవత్వపు విలువలను పాటించే వ్యక్తుల బాధ్యతాయుతమైన వర్తనవల్ల మాత్రమే అది సాధ్యపడుతుంది.

దురదృష్టం ఏమంటే, మన ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిభను వ్యవస్థాగతంగా, బుద్ధిపూర్వకంగా ఉపేక్షించి, అనర్హతకు స్థానం కల్పించిన సంఘటనలనేకం ఉండటంవల్ల ఈ దేశంలో ప్రతిభ ఉన్నా అంకెకు రాదని ప్రజలనుకోవటం జరుగుతోంది. ఈ భావన మూలాన ప్రభుత్వ కార్యాలయాలలో అర్హత, సమర్థత, నైతిక విలువలకు కట్టుబడి ఉండటం ఏ మాత్రం లేకున్నా పౌరవ్యవహారాలు సాగిపోతాయనే విశ్వాసం బలపడుతుంది.

(అ) దేశంలో ప్రజలు మంచి ఉద్యోగం రావాలంటే ఏమనుకొంటున్నారు ?

(ఆ) ప్రతిభ అంటే గౌరవం లేకపోవడం ఎప్పుడు జరుగుతుంది ?

(ఇ) ప్రతిభ పట్ల విముఖత ఏర్పడటంవల్ల కలిగే దుష్పరిణామా లేమిటి ?

(ఈ) బాధ్యతాయుతమైన వర్తన పట్ల మనకు గౌరవం నశిస్తే ఏమవుతుంది ?

(ఉ) అర్హత, సమర్థత, నీతి నియమాలంటేనే ఉపేక్ష ఎందుకు కలుగుతున్నది ?

(ఊ) క్రింది గీటు గీచిన పై పదబంధాలకు అర్థాలను వ్రాయండి.

3. ఈ క్రింది ఖండికను 190-210 పదాలకు తగ్గించి, సంక్షిప్తవ్యాసం వ్రాయండి. అందుకు మీకిచ్చిన ప్రత్యేక సంక్షేప పత్రాలను వాడండి. పదాల సంఖ్య సూచించిన పరిమితి కంటే ఎక్కువగానీ, తక్కువగానీ ఉంటే - అందుకు తగినట్లుగా మార్కులు తగ్గించబడతాయి. సంక్షిప్తవ్యాసం 150 పదాలకు తక్కువ లేదా 250 పదాల కంటే ఎక్కువ ఉన్నట్లయితే, మార్కులు వేయబడవు. 60

నా తండ్రిగారు పోరుబందరును వదిలిపెట్టి రాజదర్బారులో దివానుగా పదవిని చేపట్టేందుకు రాజ్‌కోటకు వెళ్ళేనాటికి నాకు సుమారు ఏడేళ్ళ ప్రాయం. నన్నక్కడ ప్రాథమిక పాఠశాలలో ప్రవేశపెట్టడం, అక్కడ నాకు చదువు చెప్పిన ఉపాధ్యాయుల పేర్లు, వారి వివరాలతో సహా ఆ రోజులన్నీ నాకు చాలా బాగా గుర్తున్నాయి. పోరుబందరులో మాదిరిగానే అక్కడా

నా చదువును గురించి మాత్రం చెప్పేదేమీ లేదు. అంతంత మాత్రపు విద్యార్థిగానే ఉన్నానేమో. అక్కడి నుంచి మరొక పేటలోని పాఠశాలకు, నాకు పన్నెండేళ్ళు వచ్చే నాటికి ఉన్నత పాఠశాలకూ వెళ్ళాను. ఆ కొద్దికాలంలోనూ నా అధ్యాపకులతోగాని, సహ విద్యార్థులతోగాని ఏనాడూ ఒక్క అబద్ధమైనా చెప్పినట్లు నాకు జ్ఞాపకం లేదు. చాలా సిగ్గరిని కావటంవల్ల ఎవరితోనూ కలుపుగోలుగా ఉండే వాణ్ణి కాను. నా పుస్తకాలూ, నా పాఠాలే నాకు ఏకైక నేస్తాలు. బడిగంట కొట్టే వేళకల్లా స్కూల్లో ఉండటం, బడి మూసిన వెంటనే ఇల్లు చేరటం - ఇదీ నా దినచర్య. ఎవరితోనూ మాట్లాడలేకపోవటంవల్ల ఇంటికి పరిగెత్తేవాణ్ణనే చెప్పవచ్చు. ఎవరైనా ఆటపట్టిస్తారేమోనని భయం భయంగానూ ఉండేది.

ఉన్నత పాఠశాలలో మొట్టమొదటి సంవత్సరాంత పరీక్షలో జరిగిన సంఘటన ఒకటి నెమరువేసుకోవటం బాగుంటుంది. విద్యాలయాల ఇన్స్పెక్టరుగా ఉండిన గిల్స్‌గారప్పుడు పరీక్షకునిగా వచ్చారు. ఉక్తలేఖనానికిగాను ఆయన మాకు అయిదు పదాలను ఎంపిక చేశారు. వాటిలో 'కెటిల్' (Kettle) అన్నదొకటి నేను తప్పుగా రాశాను. మా అధ్యాపకులు తమ బూటుకొసతో అదలిస్తూ ఆ సంగతిని నాకు చెప్పాలని చూసినా, నేను పట్టించుకోలేదు. మేము కాపీలు కొట్టకుండా మా పర్యవేక్షణ నిమిత్తం ఉన్న గురువు నన్ను ప్రక్క విద్యార్థి పలకను చూసి వ్రాయుమనటం నా ఊహకందని విషయం. తీరా ఫలితాలు



(Contd.)

వచ్చేసరికి నేను తప్ప పిల్లలందరూ ప్రతిపదమూ నిర్దుష్టంగా వ్రాసినట్లయింది. నేనొక్కడినే మొద్దునన్నమాట. ఆ తర్వాత మా ఉపాధ్యాయుడు నా మూర్ఖత్వాన్ని నచ్చజెప్ప చూశారు కాని, ఫలితం లేకపోయింది. నేనెన్నడూ 'కాపీకొట్టే కళ'ను నేర్చుకోలేకపోయాను.

అంత మాత్రాన నాకు మా గురువుగారంటే గౌరవం ఏ మాత్రం తగ్గలేదు. స్వభావరీత్యా నేను పెద్దల లోపాలను చూసేవాణ్ణికాను. ఆ తర్వాత కూడా వారిలోనివి ఎన్నో ఇతర లోపాలు తెలిసివచ్చినా, నాకు వారియెడ గౌరవం చెక్కు చెదరలేదు. పెద్దల ఆదేశాన్ని శిరసావహించడమేగాని వారి ఆచరణను విమర్శించడం నేను నేర్చుకోలేదు.

అదే సమయంలో జరిగిన మరి రెండు ఘటనలు నా స్మృతిపథంలో ఇప్పటికీ నిలిచి ఉన్నాయి. పాఠ్యపుస్తకాలకు మించి వేరేమీ చదివేవాడను కాను. ఉపాధ్యాయుని శిక్ష అంటే భయంవల్ల ఆయన శిక్షణలో నేర్చుకొన్న రోజువారీ పాఠాలు మాత్రమే అభ్యాసం. ఏదో పాఠం పూర్తి చేయటమేగాని మనస్సు లగ్నమయ్యేది కాదు. పాఠాలు చదివేందుకే వీలుకాకుంటే- అదనంగా చదవటమన్న ప్రశ్నే లేదు కదా.

ఒకరోజెలాగో నా తండ్రిగారు కొన్న పుస్తకం మీదికి దృష్టి మళ్ళింది. దాని పేరు <u>శ్రావణ పితృభక్తి నాటకం.</u> తల్లిదండ్రుల యెడ శ్రావణ కుమారుని భక్తితత్పరత అందులోని కథ. ఎంతో ఆసక్తితో చదివాను. అప్పుడే తోలు బొమ్మలాటవారి



(Contd.)

బృందం ఒకటి మా ఊళ్ళోకి వచ్చింది. అంధులైన తల్లిదండ్రులు కూర్చున్న కావడిని బుజానికెత్తుకొని తీర్థయాత్రలకు వెళ్తున్న శ్రావణ కుమారుని బొమ్మను నాకు చూపించారు. ఆ పుస్తకమూ, ఆ చిత్ర రూపమూ నా మదిలో చెరగని ముద్రవేశాయి. 'నువ్వు ఆచరింపదగిన ఆదర్శం ఇదే!' అని నాకు నేనే చెప్పుకొన్నాను. శ్రావణ కుమారుని మృతికి శోకిస్తున్న తల్లిదండ్రుల దుర్భరవేదన నా కిప్పటికీ గుర్తే. ఆనాటి ప్రభావశీలమైన నేపథ్యగీతం నన్ను కదలించివేసింది. మా నాన్నగారు నాకోసం కొన్న సంగీతవాద్యం పైని దానిని ప్రయోగించే వాడిని.

4. ఈ క్రింది ఆంగ్ల ఖండికను తెలుగులోకి అనువాదం చేయండి :- 20

Tulasidas's imagery covers a vast range. No poet of medieval period — not even his great contemporary Surdas — can vie with Tulasidas in respect of the infinite variety of imagery employed by him. He has collected his images from peasant life, court life, priestly environments, rural and civic life, philosophical treatises, literary classics, mythological works and folk literature. His poetry is a vast gallery of all kinds of images ranging from exquisite miniature paintings to large frescoes. Normally he likes simple and integrated images, but is quite capable of creating complex imagery as well. What he seems to abhor is a truncated image of which we can hardly search out a single example. His whole poetic creation is an endless endeavour to

give a concrete tangible form to the abstract — to impart physical charms and mental qualities of human personality to an absolute concept. Actually the very conception of Personified Godhood is a grand exercise in image-making. In this context, what is of special relevance to the modern reader in Tulasidas's art is his unconventional approach to literary-cultural tradition and religion. A number of poets in other Indian languages have also produced great literature in this regard, but Tulasi appears to have surpassed them all.

5. ఈ క్రింది తెలుగు ఖండికను ఆంగ్లంలోనికి అనువదించండి:- 20

జీవజాలం యొక్క సృష్టి, వికాసం, పరిరక్షణ ప్రకృతిపై ఆధారపడి ఉన్నాయని; అందువల్ల వృక్ష సంపదను, అటవీ ప్రాంతాలనం, లతలూ, పొదలూ, పొదరిళ్ళనం పెంపొందించటం ప్రకృతి రక్షణకు అవశ్యకమనీ అందరికీ తెలిసిన విషయమే. నిజానికి ఈ చెట్లూ, అడవులే మానవ జాతి అస్తిత్వానికి మూలకందం. వృక్షాలు మట్టిని కాపాడుతాయి. తుఫానుల ఉరవడికి తట్టుకొని మట్టిని గాలికెగిరిపోకుండా నిలిపి ఉంచుతాయి. వృక్షాలే కొండలు కూలిపోకుండా వాటికి శక్తినిచ్చి, స్థిరంగా ఉంచగలుగుతాయి. అడవులు పశుపక్ష్యాదులను కాపాడటంవల్ల వాతావరణ పరిరక్షణ సాధ్యమవుతుంది. వర్షాలకు కారణం అవే. వృక్ష సంపద విరివిగా ఉన్నచోట వర్షాలు కురిసి, చెట్లులేని



(Contd.)

ఎడారులు వర్షాశూన్యం అవుతాయి. వర్షాలవల్ల పంటలను పండించటం, పంటల మూలాన మానవ జీవనం జరుగుతున్నాయి. చెట్ల ఆకులను, గడ్డిని తిని జంతుజాలం జీవిస్తున్నది. చెట్లనుంచి కలపను భవన నిర్మాణానికి, వంట చెరకుగాను వినియోగిస్తున్నాము. చెట్ల కలప రైల్వేలకు, నౌకా నిర్మాణానికి, విమానయానానికి, వివిధ వాహనాల నిర్మితికి ఉపయోగపడుతుంది. వృక్ష సంపదవల్ల లెక్కలేనన్ని ఔషధాలను తయారుచేయవచ్చును. రబ్బరు, కాగితం, అగ్గిపుల్లలు, వివిధ తైలాలు; రుచి కలిగి ఆరోగ్యాన్నిచ్చే పండ్లూ కాయలు మనకు లభిస్తున్నాయి. చల్లని చెట్లనీడ భరింపరాని సూర్యరశ్మి తాపంనుంచి మనకు ఆహ్లాదకరమైన విముక్తిని ప్రసాదిస్తుంది. పుష్పాల సురభిళమైన పరిమళం మన మనస్సులను ప్రసన్నం కావించి, ఆత్మశాంతిని చేకూరుస్తుంది.

6. (a) ఈ క్రింది వాటిని మీ సొంత వాక్యాలలో వ్రాయండి :- 10×2=20

(అ) గోడమీది పిల్లి

(ఆ) అడవిగాచిన వెన్నెల

(ఇ) తెల్లపోవు

(ఈ) గుండెల మీది కుంపటి

(ఉ) గోడకు వేసిన సున్నం

(ఊ) ఆకాశరామన్న ఉత్తరం

(ఎ) మోచేతి క్రింది నీళ్ళు తాగటం

(ఏ) గుండె నీరు

(ఐ) వానాకాలం చదువు

(ఒ) ఒడ్డున పడ్డ చేప

(b) ఈ క్రింది వాటికి సమానార్థక పదాలను వ్రాయండి:-

10×2=20

(అ) వెన్నెల

(ఆ) సూర్యుడు

(ఇ) ఆకాశము

(ఈ) పుండరీకాక్షుడు

(ఉ) యతి

(ఊ) దీవెన

(ఎ) తల్లి ప్రేమ

(ఏ) పద్మోద్భవుడు

(ఐ) ఇల్లాలు

(ఒ) కెరటము

Sr. No. [ ]

F–DTN–L–SAD–UV

अपना अनुक्रमांक इन पत्रकों पर न लिखें

DO NOT WRITE YOUR ROLL NO. ON THESE SHEETS

# TELUGU
## (Compulsory)

सार लेखन के लिए विशेष पत्रक

**SPECIAL SHEETS FOR PRECIS**

**इस पत्रक के दोनों ओर लिखिए। प्रत्येक खण्ड में एक शब्द और प्रत्येक पंक्ति में पांच शब्द लिखिए। अपने उद्धरण में सामान्य रूप से विराम आदि चिन्ह लगाइए और यदि आवश्यक हो तो प्रत्येक पैराग्राफ के अन्त में एक पंक्ति खाली छोड़ते हुए इसे पैराग्राफों में विभक्त कीजिए। यदि चाहें तो उत्तर-पुस्तिका के साधारण कागज पर पहले एक कच्चा प्रारूप तैयार कर सकते हैं। अपनी उत्तर-पुस्तिका दे देने से पहले कच्चे कार्य को आर-पार पंक्ति डालकर काट दिया जाना चाहिए। आप सारपत्रक को अपनी उत्तर-पुस्तिका के अन्दर सुरक्षित रूप से बांध दीजिए।**

**Use both sides of this sheet. Write one word in each division and five words in each line. Punctuate your passage in the usual way and divide it into paragraphs, if necessary, leaving a line blank at the end of each paragraph. You may make a rough copy first, if you so wish, on ordinary paper in the answer-book. The rough work should be scored through before you hand over your answer-book. You should fasten the precis sheet securely inside your answer-book.**

| शीर्षक<br>Title | | | | | इस हाशिए में न लिखें<br>Do not write on this margin |
|---|---|---|---|---|---|
| | | | | | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | | | 70 |
| | | | | | 80 |
| | | | | | 90 |
| | | | | | 100 |
| | | | | | 110 |
| | | | | | 120 |
| | | | | | 130 |
| | | | | | 140 |
| | | | | | 150 |
| | | | | | 160 |
| | | | | | 170 |
| | | | | | 180 |

190

200

210

220

230

240

250

260

270

280

290

300